# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 27-12-2024** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **భారత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి రాష్ట్రపతి, ప్రధానమంత్రి సహా పలువురు నివాళులు అర్పించారు.**

2. **రాష్ట్రంలో జనవరి 1 నుంచి భూముల మార్కెట్ ధరల పెంపు నిర్ణయం అమలును వాయిదా వేస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.**

3. **భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు.**

4. **ఆకాంక్షాత్మక విభాగాల కార్యక్రమం కింద కర్నూలు జిల్లాలోని చిప్పగిరి, మద్దికెర మండలాలు అవార్డులు సాధించాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వెల్లడించారు.**

5. **ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 117వ సంచిక ఈ నెల 29వ తేదీ ఆదివారం ప్రసారం కానుంది.**

==========================

గత రాత్రి మృతి చెందిన భారత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్ కడ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాప సందేశాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ ( 28 సెకన్లు)

మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచికంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజుల సంతాప దినాలను ప్రకటించింది. పూర్తి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనుంది.

--------------------------

రాష్ట్రంలో జనవరి 1 నుంచి భూముల మార్కెట్ ధరల పెంపు నిర్ణయం అమలును వాయిదా వేస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తొలుత జనవరి 1 నుంచి సవరించిన కొత్త రిజిస్ట్రేషన్ విలువలను అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందుకు అనుగుణంగా అవసరమైన చోట్ల విలువల పెంపు విషయమై ఇప్పటికే చర్యలు

ప్రారంభించామని చెప్పారు. వీటి కోసం మరింత సమయం పడుతుండటం, కొత్త సంవత్సరం ప్రారంభం, వివిధ వర్గాల నుంచి వచ్చిన వినతుల మేరకు భూముల ధరల పెంపు తేదిని వాయిదా వేశామని మంత్రి పేర్కొన్నారు.

-----------------------------

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం బోడపాడు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియాతో కలిసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ .. 30 సెకన్లు

-----------------------------

ఆకాంక్షాత్మక విభాగాల కార్యక్రమం కింద కర్నూలు జిల్లాలోని చిప్పగిరి, మద్దికెర మండలాలు అవార్డులు సాధించాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నీతి ఆయోగ్ సమాచారం పంపిందని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద జిల్లాలోని మద్దికెర, హొళగుంద, చిప్పగిరి మండలాలు ఎంపిక కాగా వీటిలో చిప్పగిరి, మద్దికెర మండలాలు అవార్డులు సాధించాయని అన్నారు. ఈ మండలాలు నీతి ఆయోగ్ నిర్దేశించిన సూచికల్లో ప్రగతి సాధించి, ర్యాంకులు పొందడంతో పురస్కారాలు పొందాయని చెప్పారు. వీటి ద్వారా చిప్పగిరి మండలానికి 1.50 కోట్ల రూపాయలు, మద్దికెర మండలానికి కోటి రూపాయలు ప్రోత్సహక నగదును నీతి ఆయోగ్ ప్రకటించిందని కలెక్టర్ తెలిపారు.

-----------------------------

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఉమ్మడి కృష్ణా జిల్లా నోడల్ అధికారి భాస్కర్ రావు తెలిపారు. విజయవాడలో ఈరోజు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, ఈ పథకంలో భాగంగా గృహాలు, గృహ సముదాయాలు, సంస్థలలో సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రాయితీ అందిస్తోందని చెప్పారు. సౌర శక్తిని వినియోగించుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని భాస్కర్ రావు తెలుపుతూ,

వాయిస్ (29 సెకన్లు)

-----------------------------

'ప్రశాసన్ గావ్‌కి ఓర్' అనేది కేవలం ఒక నినాదం మాత్రమే కాదని, సమర్ధవంతమైన పాలనను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఉద్దేశించిన ప్రయత్నమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ నెల 19 నుండి చేపట్టిన 4వ విడత సుపరిపాలనా వారోత్సవాల్లో భాగంగా 'ప్రశాసన్ గావ్‌కి ఓర్' ప్రచారం ఈనెల 25 వ తేదీతో విజయవంతంగా ముగిసిందని తెలిపారు. సమర్ధవంతమైన పాలన,సేవలను ప్రజలకు అందించడమే సుపరిపాలన కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.

-----------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 117వ సంచిక ఈనెల 29వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది..

మన్ కీ బాత్ తెలుగు అనువాదం ప్రధాని ప్రసంగం అయిన వెంటనే ఒకసారి, రాత్రి 8 గంటలకు మరోసారి ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆకాశవాణి కేంద్రాల ద్వారా ప్రసారమౌతుంది.

---------------------------

పల్లె పండగ కింద చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. పార్వతీపురంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉపాధి హామీ కింద చేపడుతున్న పల్లె పండగ పనులపై సంబంధిత అధికారులతో నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పల్లె పండగలో మంజూరు చేసిన పనులన్నీ సంక్రాంతిలోగా పూర్తి చేయాలన్నారు. పనులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

---------------------------

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లాలో ఈ నెల 31వ తేదీన పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో యల్లమందలో హెలిప్యాడ్ స్థలం, సభా ప్రాంగణాలను అధికారులతో కలిసి నిన్న పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నరసరావుపేట మండలం యల్లమంద గ్రామంలో నిర్వహించే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి డి.శేషసాయి కొద్దిసేపటి క్రితం ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్.... 30 సెకన్లు....

---------------------------

దేశంలో జరిగిన ప్రతి కీలక పోరాటంలోనూ కమ్యూనిస్టు పార్టీ ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ – సీపీఐ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి కె. రామకృష్ణ వెల్లడించారు. విజయవాడ లెనిన్ కూడలిలో గత రాత్రి సీపీఐ శత వార్షిక సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. సీపీఐ శత వార్షిక సంబరాలు ఏడాది పాటు నిర్వహిస్తామన్నారు. కార్మికుల హక్కుల సాధన, పేదరిక నిర్మూలన, సమ సమాజ స్థాపనకు సీపీఐ పోరాటం చేస్తోందని తెలిపారు.

---------------------------

రాష్ట్రంలోని దేవాలయాల నగదును ప్రభుత్వ ఆస్తులకు గాని, కార్యక్రమాలకుగాని వినియోగించరాదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి అన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలోని వైకుంఠపురం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారిని ఆయన ఈరోజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, వచ్చే నెల 5 వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం సభను జయప్రదం చేయాలని కోరారు.

=====================